# <u>ప్రెస్ నోట్</u>

**తేదీ 15.12.2023.**

## <u>గంజాయి అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్న మొయినాబాద్ పోలీసులు</u>

ఈ రోజు తేదీ 15.12.2023 నాడు అందాజ ఉదయం 5 గంటల సమయములో ముడిమ్యాల రెజర్వ్ ఫారెస్ట్ పరిసార ప్రాంతాలలో పులి సంచరిస్తుంది అనే సమాచారం మేరకు, మొయినాబాద్ పోలీస్ స్టేషన్ కు చెందిన శ్రీ కిషన్ సింగ్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు అతని సిబ్బంది అయిన హెడ్ కానిస్టేబుల్ 3813 దేవి సింగ్, పోలీస్ కానిస్టేబుల్ 6080 రాజు, మరియు హోమ్ గార్డ్ 2195, సత్తయ్య లు, మొయినాబాద్ మండలం లోని శ్రీరామ నగర్, సూరంగల్, వెంకట పూర్ గ్రామ శివారు ప్రాంతాలలో గస్తీ తిరుగు చుండగా, ఒక ఇద్దరు వ్యక్తులు మొయినాబాద్ మండలము లోని, సూరంగల్ గ్రామ శివారులో ఉన్న AMR venture లోని ఒక చిన్న ప్లాట్ లో కొత్తగా నిర్మిస్తున్న ఇంటి ఆవరణలో గంజాయి అమ్ముతున్నారని ఒక నమ్మదగిన సమాచారం మేరకు, వెంటనే AMR వెంచర్ లోని అట్టి ప్లాట్ దగ్గరికి పోలీస్ బృందం వెళ్ళగా, అక్కడ ప్లాట్ లోపల ఇద్దరు మగ వ్యక్తులు ఒక స్విఫ్ట్ డిజైర్ కారు మరియు ఒక స్కూటీ తో పాటు అనుమానాస్పద స్తితిలో అగుపించినారు. వారు అట్టి పోలీస్ బృందాన్ని చూసి పారి పోయే ప్రయత్నం చేయగా, వారిద్దరినీ కిషన్ జి ఎస్ ఐ, ఆధ్వర్యములోని మొయినాబాద్ పోలీస్ బృందం అదుపులోకి తీసుకొని విచారించగ అందులోని ఒక వ్యక్తి పేరు భావర్ ఖాన్, తండ్రి యాసీన్ ఖాన్, వయస్సు; 37 సం;లు, వృత్తి; డ్రైవరు, నివాసం; ప్లాట్ నంబర్-34, సెయింట్ కెనెడి స్కూల్ దగ్గర, మేడ్చల్, స్వంత గ్రామం: ప్రతాప్ బస్తి, బికనీర్, రాజస్థాన్ రాష్టము అని తెలిపినాడు, అతను పదం పూర్, ఒరిస్సా రాష్టము నుండి మనోజ్ అనే వ్యక్తి దగ్గర సుమారు 100 కిలోల ఎండు గంజాయి(50 పాకెట్లు) ను రూపాయలు 5,50,000/- కు కొనుగోలు చేసి ఈ ప్రాంతానికి తన కారులో తీసుకొని వచ్చి, ధూల్ పేట కు చెందిన సునీల్ సింగ్ కు అమ్మడానికి రాగా తాను వేరే చోట ఉన్నానని తన భావ మరిది వినేష సింగ్ గాని, తన తమ్ముడు అయిన నితేష్ సింగ్ ను గాని సూరంగల్ గ్రామ శివారులో ఉన్న AMR venture లోని ఒక చిన్న ప్లాట్ లో కొత్తగా నిర్మిస్తున్న ఇంటి దగ్గరకు రమ్మని అక్కడ ఇద్దరిలో ఎవరో ఒకరు ఉంటారని అక్కడికి వెళ్ళి తనతో ముందుగానే మాట్లాడుకున్న ధర ప్రకారం కిలోకు 1000/- రూపాయల చొప్పున ఎక్కువ ధరకు అమ్మడానికి వచ్చినాను అని చెప్పి తన కారు డిక్కి లో ఉన్న గంజాయి పాకెట్ లను చూయించగ, వెంటనే పోలీస్ స్టేషన్ కు మరియు మొయిబాద్ తహశీల్ దార్ లకు సమాచారం ఇవ్వగా, మొయిబాద్ తహశీల్ దార్ గారు తన వెంట వచ్చిన ఇద్దరు మద్య వర్తుల మరియు పోలీస్ క్లూస్ టీం వారి సమక్షములో పరిశీలించగా అక్కడ కారు డికి లో లభించిన 100 కిలోల గంజాయి (50 పాకెట్ లు) ని, స్విఫ్ట్ కార్ నంబర్ TS 35 E 5279 (తెలుపు కలరు), Dio స్కూటీ నంబర్ TS 07 GX 5749, రెండు మొబైలు 1). vivo మొబైలు, 2). Mi మొబైలు లను స్వాధీన పరుచుకొనయినది.

<u>కిషన్ జి ఎస్ ఐ గారు ఇచ్చిన లిఖిత పూర్వక సమాచారం మేరకు మొయినాబాద్ పోలీస్ స్టేషన్ నందు కేసు నంబర్; 421/2023</u>

<u>సెక్షన్ ఆఫ్ లా: 20 (b ) (ii) (c) of NDPS Act-1985 మరియు 120 (b ) ipc నందు కేసు నమోదు చేయనైనది.</u>

**పట్టుబడిన నెరస్తుల పేర్లు**:

1). భావన ఖాన్, తండ్రి యాసీన్ ఖాన్, వయస్సు; 37 సం;లు, వృత్తి; డ్రైవరు, నివాసం; ప్లాట్ నంబర్- 34, సెయింట్ క్లరేట్ స్కూల్ దగ్గర, మేడ్చల్, స్వంత గ్రామం ప్రతాప్ బస్తి, బికనీర్, రాజస్థాన్.

2). నితేష్ సింగ్ తండ్రి భీమ్ సింగ్, వయస్స; 22 సం;లు, వృత్తి. బ్యాండ్ లేబర్, నివాసం; గంగ బౌలీ, ధూల్ పేట, హైదరాబాద్.

**తప్పించుకున్న నేరస్తులు;**

3). సునీల్ సింగ్, నివాసం; గంగ బౌలి, ధూల్ పేట, హైదరాబాద్.

4). మనోజ్, నివాసం; పదం పూర్ దగ్గర, రాయఘాడ జిల్లా, ఒరిస్సా

5). నందిని భర్త సునీల్ సింగ్, నివాసం; గంగ బౌలి, ధూల్ పేట, హైదరాబాద్.

6). లక్ష్మి భాయి, సునీల్ సింగ్ అత్త గారు

7). అభిషేక్ తండ్రి రాజు సింగ్, ని; గంగ బౌలీ. ధూల్ పేట.

**స్వాధీనం చేసుకున్న ప్రాపర్టీ(సొత్తు):-**

**1). మొత్తం 100 కిలోల డ్రై గంజాయి (50 పాకెట్లు)**

**2). ఒక స్విఫ్ట్ కార్ నంబర్** TS 35 E 5279(తెలుపు కలరు)

**3).** రెండు మొబైలు ఫోన్లు ( vivo మొబైలు, Mi మొబైలు ఫోన్)

**4).** ఒక Dio scooty నెంబర్ **TS 07 GX 5749**

ఈ రోజు అనగా తేదీ 15.12.2023 నాడు పైన తెలిపిన ఇద్దరు నెరస్తులను అరెస్టు చేసి, గౌరవ న్యాయ స్థానం ముందు హాజరు పరుచబడును.

**గమనిక**:- యువత మరియు విధ్యార్థులు మరియు సామాన్య కులీ జనం ఇలాంటి మత్తు పదార్థాలు (గంజాయి) కి అలవాటు పడి అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకొని జీవితాలను నాశనం చేసుకోకూడదని విజ్ఞప్తి చేస్తూ, ఎలాంటి మత్తు పదార్థాల వినియోగం, అమ్మకం మరియు రవాణా కు సంబందించిన విషయాలు ఏమైనా ఎవరి దృష్టి కి వచ్చినా వెంటనే పోలీస్ వారికి తెలియజేయాలి అని, తెలియజేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని హామీ ఇస్తూన్నాము.

Sd/-
Dy. Commissioner of Police,
Rajendranagar zone,
Cyberabad.